ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

# ద్రావిడ విశ్వవిద్యాలయం

శ్రీనివాసవనం, కుప్పం - 517 426, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

## శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (SVIMS), తిరుపతి

## తిరుమల తిరుపతి దేవస్థానము

## స్విమ్స్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా మహిళల కోసం

## ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ మరియు అవగాహన వైద్య శిబిరం

## (స్విమ్స్ పింక్ బస్సు ద్వారా క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ)

*శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆధ్వర్యంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ కోసం పింక్ బస్ ద్వారా ప్రత్యేక ఉచిత వైద్య శిబిరము*

ముఖ్య అతిథి

**ఆచార్య జి. లోకనాథరెడ్డి**

ఉపాధ్యక్షులు, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం

ప్రత్యేక అతిథులు

**ఎస్. జయరామ రెడ్డి**

అధ్యక్షులు, శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వమహా విద్యాలయం, కాంచీపురం

పూర్వ ఉపాధ్యక్షులు, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి

పూర్వ ఉపాధ్యక్షులు, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం

**ఆచార్య (డా.) బి.వెంగమ్మ**

సంచాలకులు మరియు ఉపకులపతి

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (SVIMS)విశ్వవిద్యాలయం, తిరుపతి

**స్థలం: ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**

**తేది: 27.01.2020 (సోమవారం)**

**సమయం: ఉదయం 10 గం.లకు**

*40 సంవత్సరాలు పైబడిన మహిళలందరూ ఈ క్యాంపునకు విచ్చేసి ఉచితంగా తమ యొక్క వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవలసిందిగాకోరడమైంది. మహిళలకు ఉచిత భోజన సౌకర్యం కల్పించడమైనది.*

డా.ఎస్.చిన్న రెడ్డయ్య
NSS సమన్వయ కర్త
ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం
9440611033, 7981390542

ఆచార్య టి.అనురాధ
కులసచివులు
ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం

ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు
ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు
ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు
ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు
ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు
ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

# క్యాన్సర్ అవగాహన కరపత్రము

భారతదేశంలో విస్తరిస్తున్న వ్యాధులలో క్యాన్సర్ ఒకటి. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో స్త్రీ, పురుష తారతమ్యము మరియు వయస్సుతో సంబంధము లేకుండా క్యాన్సరు వస్తున్నది. స్త్రీలలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ మరియు నోటికుహర క్యాన్సర్లు ముఖ్యమైనవి.

**1. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్:** మనదేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో ఈ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రెండవ స్థానంలో ఉంది. ప్రతి లక్షమంది స్త్రీలలో 22 మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అంతేకాకుండా ప్రతి లక్షమందిలో 12 మంది ఈ క్యాన్సర్‌తో మరణిస్తున్నారు. 25 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న మహిళల్లో ఈ వ్యాధి ఎక్కువగా సంక్రమిస్తున్నది.

**వ్యాధి సంక్రమించు కారణాలు:** చిన్న వయస్సులో వివాహము, అధిక సంతానము, ఎక్కువ మందితో లైంగిక సంబంధము.

**వ్యాధి లక్షణాలు:** తెలుపు, ఎరుపు కలిసిన మైల కావడము, దుర్వాసనతో కూడి ఉండటం, దాంపత్యంలో పాల్గొన్నపుడు రక్తస్రావానికి గురికావడము.

**వ్యాధి నిర్ధారణ పరీక్ష చేయించుకోవలసినవారు:** 21 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలలోపు మహిళలు.

**2. రొమ్ము క్యాన్సర్:** మన దేశంలోని స్త్రీలలో ప్రతి లక్షమందిలో 25 మంది రొమ్ము క్యాన్సర్ బారిన పడుతున్నారు. మరియు ప్రతి లక్షకి 12 మంది మరణిస్తున్నారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ తరువాత స్త్రీలలో అధికంగా వచ్చేది రొమ్ము క్యాన్సర్. 35 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన మహిళలు మరియు 65 సంవత్సరాలపైబడిన స్త్రీలు ఈ వ్యాధి బారిన పడుతున్నారు.

**వ్యాధి సంక్రమించు కారణాలు:** వంశపారంపర్యంగా, సంతానోత్పత్తి ఆలస్యం కావడం వల్ల, పిల్లలు లేని స్త్రీలలో, చిన్న వయస్సులో రజస్వల కావడం, ఋతుక్రమము (నెలసరి) ఆలస్యంగా ఆగిపోవడం, అధికంగా కొవ్వు పదార్థములు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం ద్వారా బరువు పెరగడం, అధికంగా రేడియేషన్‌కు గురికావడం.

**వ్యాధి లక్షణాలు:** రొమ్ములో గడ్డలు ఏర్పడి చనుమొనల నుండి రక్తము లేదా ఏదైనా స్రావము విడుదల కావడం. రొమ్ములో చర్మపురంగు మరియు అమరిక మార్పు చెందడము. రొమ్ము చర్మముపై గుంటలు మరియు మచ్చలు ఏర్పడడం.

**వ్యాధి నిర్ధారణ పరీక్ష చేయించుకోవలసిన వారు:** 40 సంవత్సరాల పైబడినవారు.

**3. నోటికుహర క్యాన్సర్:** సాధారణ పదిరకాల క్యాన్సర్లలో నోటికుహర క్యాన్సర్ ఒకటి. ప్రతి లక్షమందిలో పదిమంది పురుషులు, నలుగురు స్త్రీలు ఈ వ్యాధి బారిన పడుతున్నారు. మరియు ప్రతి లక్షమందిలో ఆరుగురు పురుషులు, ముగ్గురు స్త్రీలు చనిపోతున్నారు.

**వ్యాధి సంక్రమించు కారణాలు:** పొగాకు, గుట్కా, జర్దా, పాన్ మసాలా మొదలైనవి నమలడం మరియు ధూమపానం సేవించడం.

**వ్యాధి లక్షణాలు:** నోటిలో పుండ్లు, అల్సర్లు, రక్తస్రావము మొదలైన లక్షణాలు. తొలిదశలో పుండు నొప్పి ఉండదు. తొందరగా మానదు. వ్యాధి ముదిరిన దశలో వాపు వస్తుంది.

**వ్యాధి నిర్ధారణ పరీక్ష చేయించుకోవలసిన స్త్రీలు:** మయస్సు 40 సంవత్సరాల పైబడినవారు.